క్లుప్తంగా

విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



ఊట్కూరు: మండలంలోని మల్లేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సర్పంచ్ మాణిక్యమ్మ చేతులమీదుగా యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఉచితంగా యూనిఫాంలు, పుస్తకాలు అందజేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలన్నారు. . కార్యక్రమంలో హెచ్ఎం నర్సింగప్ప, సీఆర్పీ రాజశేఖర్‌గౌడ్, ఉపాధ్యాయులు వసుంధర, స్రవంతి, ఆదాం, కృష్ణ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

కృష్ణా: మండల పరిధిలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సర్పంచ్ శంకరమ్మ ఆంనేయులుగౌడ్, ఎంపీటీసీ సభ్యుడు మ్యాకలి రాంచందర్, హెచ్ఎం సురేందర్ అధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేయాలి

మరికల్: గృహలక్ష్మి పథకంలో అర్హులను ఎంపిక చేసి రూ. 3 లక్షలు ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు హరిష్, రామకృష్ణ, ఆంజనేయులు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణకు మూడురోజులు గడువు, మద్యం దుకాణాల టెండర్లకు 15రోజులు గడువు పెట్టడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమయం తక్కువగా ఉండటంతో అసలైన ఇళ్లులేని వారికి సమాచారం తెలియక దరఖాస్తులు చేసుకోలేకపోయారని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కి చెందిన వారికే కాకుండా అసలైన పేదలను గుర్తించి ఇళ్ల మంజూరు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.

విద్యార్థికి అభినందన



నారాయణపేట: జిల్లా కేంద్రంలోని మైనార్టీ కళాశాల విద్యార్థి పి.సాయికుమార్ జేఈఈమెయిన్స్, ఎన్ఐటీ శ్రీనగర్‌లో సీటు సాధించడంతో శుక్రవారం డీఐఈఓ రియాజ్ హుస్సెన్ అభినందించారు. భవిష్యత్‌లో ఎన్ఐటీలో మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపకబృందం విద్యార్థిని అభినందించారు.

ఇండోర్ గేమ్స్ ప్రారంభం



నారాయణపేట: అజాదీ కా అమృత మహోత్సవాల్లో భాగంగా జిల్లా న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ఆవరణలో శుక్రవారం ఇండోర్ గేమ్స్‌ను జిల్లా జడ్జి ఎంఎ రఫీ ప్రారంభించారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి కం డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి జకీయసుల్తానా, దమోదర్‌గౌడ్, రఘువీర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీపీవో ఆకస్మిక తనిఖీ

మక్తల్: మండలంలోని సంగంబండలో పీహెచ్‌సీని ఎన్‌సీడీపీవో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి శుక్రవారం సందర్శించారు. గ్రామంలో బీపీ, షుగర్, పేషంట్ల దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రిల్లోనే చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున్, ఏఎన్ఎం సుజాత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

కృష్ణా: మండల తహసీల్దార్‌గా వచ్చిన దయాకర్‌రెడ్డిని మండల నాయకులు శుక్రవారం పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండల ప్రజల వారికి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు చెన్నయ్యగౌడ్, వెంకటేష్, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌కు నోటీసులు

ధన్వాడ: మండలంలోని కొండాపూర్ గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాసులుకు శుక్రవారం జిల్లా పంచాయతీశాఖ నుంచి నోటీసులు పంపించారు. పంచాయతీ అభివృద్ధి పనుల చెక్కులపై సంతకాలు చేయకుండా వేధిస్తున్నాడని సర్పంచ్ చంద్రకళ ఫిర్యాదుమేరకు పంచాయతీశాఖ నుంచి నోటీసులు మంజూరు చేశారు. పంచాయతీలో ఎలాంటి పనులు చేసిన వాటికి సంబంధించిన చెక్కులపై సంతకాలు చేయకుండా వేధింపులకు గురిచేస్తున్నారని సర్పంచ్ చంద్రకళ ఫిర్యాదులో తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



భూమి పూజచేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

ధన్వాడ: నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో రూ.1.5 కోట్ల రూపాయలతో చేపట్టిన కంపౌండ్‌వాల్ నిర్మాణంతోపాటు పలు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు అన్నివిధాలుగా ఆదుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన చేయలేని అభివృద్ధిని కేవలం బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి అభివృద్ధిచేసి చూపించిందన్నారు. అనంతరం పాఠశాల తరుపున నేషనల్ లెవల్‌లో క్రీడాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులతో కలిసి ఫొటోదిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు వాహిద్, జెడ్పీటీసీ విమల, వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు సుధీర్‌కుమార్, డీఈఈ వెంకటేశ్వర్‌సింగ్, ప్రిన్సిపల్ రాజారాం, బీఆర్ఎస్ నాయకులు సునిల్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, చంద్రశేఖర్, హన్మిరెడ్డి తదితరుల పాల్గొన్నారు.

అగ్రో సేవలను ఉపయోగించుకోవాలి



రైతు ఆగ్రోసేవను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో నూతనంగా ఏ1 రైతు ఆగ్రోసేవను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతులమీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుకాణాల్లో లభించే ఎరువులు, మందులు నాణ్యతగా, నమ్మకమైనవిగా ఉంటాయని వీటిని ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆగ్రోసేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమపాటీల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయగౌడ, కో -ఆప్షన్ మెంబర్ ఖాదర్, శేఖర్‌రెడ్డి, మోనేష్, మహాదేవ్, రామకృష్ణాదణి, చెన్నయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



పాతర్చేడ్‌లో విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న వర్కటం

నర్వ: పాతర్చేడ్ ఉన్నతపాఠశాలలో వివిధగ్రామాల నుంచి నడకతో వస్తున్న విద్యార్థినులు 25మందికి వీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ వర్కటం జగన్నాథ్‌రెడ్డి శుక్రవారం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు నడక ద్వారా వస్తూ.. ప్రత్యేక తరగతులకు చేరుకోలేకపోతుండడం నన్ను బాధించిందన్నారు. నియోజకవర్గంలో 65లక్షలతో 600 సైకిళ్లను బాలికలకు అందించి.. వారి నడక కష్టాలను తీరుస్తామన్నారు. సామాజిక సేవే నా ధ్యేయంగా పనిచేస్తూ, నియోజకవర్గంలో అన్నిరంగాల ప్రజలకు సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు మహేష్‌గౌడ్, రాజుపల్లి, రాయికోడ్, జంగంరెడ్డిపల్లి గ్రామాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డీలర్లు



ధన్వాడ మండల కేంద్రంలో..

మక్తల్: రేషన్ డీలర్లకు కమిషన్ పెంచడంపై శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డీలర్లుసీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్‌డీలర్లకు రూ. 5లక్షల బీమా సౌకర్యం, పనిచేస్తూ మరణిస్తే కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం తదితర వరాలు కురిపించారన్నారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, గౌరవాసలహాదారుడు అమరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోవిందు, సురేష్, అనిత ఆయాగ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

ధన్వాడ: రేషన్ డీలర్ల కమిషన్ పెంపుపై శుక్రవారం మండల కేంద్రంలోని కేసీఆర్, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు డీలర్లు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో శకిరప్ప, హన్మిరెడ్డి, నారాయ నాయక్, బద్రయ్య, సుదకర్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీహరి

మక్తల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేసి సరైనా న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గణేష్, వెంకటేష్, రవికుమార్, అంజప్ప, నారాయణ, రంజిత్‌రెడ్డి, ఫయాజ్, రాజేందర్, లక్ష్మన్న, రాము, రాములు తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ శిక్షణ తరగతులు



కార్మికులకు సూచనలు ఇస్తున్న నిర్వాహకులు

ధన్వాడ: మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం పెయింటింగ్ వర్కర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఎన్ఏసీ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. పెయింటింగ్ వర్కర్స్ తమపనిలో నైపుణ్యం సాధించేందకు వివిధ రకాలుగా మెలుకువలు తెలిపేందుకు 15రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని లేబర్ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. ఎన్ఏసీ సంస్థ అడిషనల్ డైరెక్టర్ లింగప్ప మాట్లాడుతూ.. శిక్షణ పూర్తిచేసుకున్న కార్మికులకు ట్రైనింగ్‌కు పంపనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం, అలాగే యూనిఫాం, హెల్మెట్, రోజుకు 300రూపాయల చొప్పున స్టైఫండ్ అందజేస్తామన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, నాయకులు రామాంజనేయులు, రాము, బాలరాజ్, ఉదయ్‌కిరణ్, బాలరాజ్, నరేష్, సూరి, ఓం భగవత్ పాల్గొన్నారు.

ఘనంగా కొడి పీర్ల పండుగ



బొడ్డెమ్మలు ఆడుతున్న మహిళలు



అగ్ని గుండం చుట్టు అలాయ్ ఆడుతున్న యువకులు

మద్దూరు/కోస్గి: మండలంలోని నందిపాడ్‌లో గురువారం రాత్రి నబిసాబ్, లాల్‌సాబ్, హుస్సేన్ సాబ్ కొడి పీర్ల సవారీ ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు కందుర్లు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మద్దూరు, కోస్గి, దౌల్తాబాద్ తదితర మండలాలకు భక్తుల ఈ సవారీ సందర్భంగా విచ్చేసి మసీదు ఎదుట ఏర్పాటుచేసినా అగ్నిగుండం చుట్టు అలాయ్ ఆడారు. అలాగే మహిళలు బొడ్డెమ్మలు వేశారు. ఈ పీర్ల సవారీ సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పీర్లను దర్శించుకున్నారు. గ్రామంలో పెద్దఎత్తున పీర్ల సవారీ చూడడానికి రావడంతో పండగ వాతావరణం నెలకొంది.

గృహలక్ష్మికి 2,358 దరఖాస్తులు

మరికల్: మండలంలో గృహలక్ష్మి పథకం కింద 2,358 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సునిత తెలిపారు. మూడురోజులపాటు వచ్చిన దరఖాస్తులను శుక్రవారం సిబ్బంది గ్రామాల వారీగా వేరు చేశారు. ఒక్కొక్క గ్రామం నుంచి వందనుంచి రెండువందలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. గడువు ముగిసిన లబ్ధిదారులనుంచి దరఖాస్తులు రావడంతో వాటిని తిరిష్కరించారు.

దామరగిద్దలో..

దామరగిద్ద: ప్రభుత్వం డబల్‌బెడ్రూం ఇళ్ల పథకంలో భాగంగా చేపట్టిన గృహలక్ష్మి పథకానికి మండలంలోని 30గ్రామ పంచాయతీల నుంచి మొత్తం 4732 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ ప్రమిల తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కలెక్టర్ కార్యాలయానికి పంపించనున్నట్లు తెలిపారు.

గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

మాగనూర్: పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నారాయణ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఓబ్లాపూర్‌లో నిర్వహిస్తున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ రోగాలు ప్రబలుతున్న నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా గాలికుంటు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశువుల కాపరులు పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది వినయ్‌కుమార్, యశోద, లక్ష్మి, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

94వ రోజుకు చేరిన రిలేదీక్షలు

నారాయణపేట: కోటకొండను మండలం చేయాలని చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికీ 94వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి స్పందిస్తూ అసెంబ్లీలో కోటకొండను మండలం చేయాలని ప్రస్తావించడాన్ని స్వాగతిస్తున్నామని వెంటనే జీఓ అండ్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి, ఎడ్ల రాజు, ప్రభంజన్‌రావు, ప్రవీణ్, మాల బాలప్ప, చెన్నప్పయాదవ్, భీమేష్, దస్తప్ప పాల్గొన్నారు.

జీవో 46రద్దు చేయాలి

మరికల్: పోలీస్ ఉద్యోగులకు వ్యతిరేకంగా ఉన్న జీవో 46 రద్దు చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దచింతకుంటలో ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో 4వేల మంది అభ్యర్థులు అన్నిపరీక్షలు పాసయ్యారని, ఈ జీవోతో అర్హులైన వారికి ఉద్యోగాలు రాలేదన్నారు. జీవో 46 రద్దు చేస్తే 2486పోస్టుల్లో కనీసం జిల్లాలో 500పోస్టులు వచ్చే అవకాశం ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రవి, వెంకటేష్, ప్రశాంత్, రాము, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌గా సువర్ణరాజు



మక్తల్: మండల తహసీల్దార్‌గా సువర్ణరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మక్తల్‌లో పనిచేస్తున్న తహసీల్దార్ తిరుపతయ్య కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. వనపర్తి తహసీల్దార్‌గా పని చేస్తున్న సువర్ణరాజు ఇక్కడికి బదిలీపై వచ్చారు.

సీపీఎస్ రద్దుచేసే వరకు పోరాటం ఆగదు

నారాయణపేట రూరల్ : సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేసేవరకు పోరాటం ఆగదని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అమ్మకోళ్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను స్థానిక కేజీబీవీ ప్రాంగణంలో శుక్రవారం పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డిల చేతులమీదుగా విడుదల చేయించారు. అనంతరం మాట్లాడుతూ.. ఓపీఎస్ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో నిర్వహించిన సంకల్ప రథయాత్ర విజయవంతమైందన్నారు. శనివారం సాయంత్రం 3గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో 3.35లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందన్నారు. జీఓ 79 ప్రకారం కారుణ్య నియామకాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి ఆయా కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జూలై 1 నుంచి పీఆర్‌సీ అమలు బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. శ్రీనివాస్, శంక్రప్ప, అంబర్‌నాథ్, నరేష్, చైతన్య, శశిధర్, నర్సింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మాగనూర్: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని నేరడగం ఎంపీటీసీ ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నేరడగంలో కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన మొబైల్‌వ్యాన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌తోపాటు వీవీ ప్యాట్ ఏర్పాటుచేసి వాటిపై ప్రజలకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. త్వరలోనే ఎన్నికలు రాబోతుండటంతో ప్రజలు ఓటుహక్కు వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ శ్రీశైలం సూచించారు. ఓటు అనేది చాలా గొప్పదని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరడగం సర్పంచ్ అశోక్‌గౌడ్, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై కూలీల ఆగ్రహం



జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న కూలీలు

మరికల్: కూలీ పనులు ముగించుకొని సొంత గ్రామాలకు వాహనాల్లో వెళ్తున్నకూలీలను శుక్రవారం సాయంత్రం పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో కూలీలు జాతీయ రహదారిపై నిరసన చేశారు. వివిధ గ్రామాల నుంచి నిత్యం మరికల్‌తోపాటు ఇతర గ్రామాలకు ఆటోలు, జీపులు, బొలెరో వాహనాల్లో వచ్చి కూలీపనులు ముగించుకొని వారి గ్రామాలకు వెళ్తున్న కూలీల వాహనాలకు సంబంధించిన లైసెన్స్‌లు, ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. సామర్థ్యానికి మించి కూలీలను తరలించరాదనే ఉద్దేశంతోనే వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పి వారిని శాంతింపజేశారు. అనంతరం కూలీలను వారి గ్రామాలకు పంపించారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



పేటలో మానవహారం నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు



నిరసనలో ఉన్న ఏఎన్ఎంలకు మద్దతుగా సీఐటీయూ నాయకులు

నారాయణపేట: సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఉద్యమ సమయంలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి అందరిని పర్మినెంట్ చేస్తానని సీఎం హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని, లేనిచో 15తర్వాత ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పి.సురేశ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బిహెచ్ కొండన్న, ఏఎన్ఎంలు రాణి, శోభ, వెంకటేశ్వరమ్మ, వరలక్ష్మి, దేవిక, స్వరూప, సుమిత్ర పాల్గొన్నారు.

కోస్గి: సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని సీఐటీయూ నాయకుడు వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గుండుమాల్ పీహెచ్‌సీ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు. వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపి మాటట్లాడారు.. సెకండ్ ఏఎన్ఎంలను నేటికి రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం నోటిఫికేషన్ వేసి పరీక్షలు రాయమనడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ రద్దుచేసి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు భారతి, బాలమణి, చంద్రకళ, వెంకటమ్మ, అరుణ, కమల, వాణిశ్రీ, మాదవి పాల్గొన్నారు.


చేతి రాతపై వర్క్‌షాప్



మాట్లాడుతున్న నిపుణుడు మల్లికార్జున్‌రావు

మక్తల్: పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు చేతిరాతపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేతిరాత నిపుణుడు మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల చేతి రాత నైపుణ్యతను పెంపొందించుకోవాలని, తాను రచించిన పుస్తకాలు అనుసరించే విధానం, భాష, వికాసం, విశ్లేషణాత్మక రూపంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాఘవేందర్, ధర్మరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలా?



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

నారాయణపేట రూరల్: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పరిమితం చేయడం దారుణమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో జిమ్మిక్కులు చేసి ప్రజలను ఆకర్శించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కమీషన్‌లు, పైరవీలకు పెద్ద పీఠవేసిన బీసీ, దళితబంధుకు సంబంధించి శ్వేతపత్రం విడుదలచేయాలని డిమాండ్ చేశారు. డబల్‌బెడ్రూం ఇండ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి నాలుగు సంవత్సరాలు సోయిలేకుండా ఎలక్షన్ ముందు గృహలక్ష్మి అంటు మూప్పై రకాల కండీషన్లతో మూడు రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలను మోసం చేశారని వాపోయారు. వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, జీకే నర్సింహులు, సాయిబన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కోస్గి: కాంగ్రెస్ నాయకులు హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర పేరుతో గుండుమాల్ మండల పరిధిలో చేపట్టిన పాదయాత్ర శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేసి కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలనను వివరిస్తూ కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని ఓటర్లను కోరారు. విజయ్‌కుమార్, సురే ష్‌రెడ్డి, విక్రంరెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, రమే ష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జహీర్, రవి పాల్గొన్నారు.